## కీలకోపన్యాసం

**ఆచార్య జి.యస్. భాస్కరరావు**

పీఠాధిపతి, సాహిత్య పీఠం, పొట్టి శ్రీరాములు
తెలుగు విశ్వవిద్యాలయం - రాజమండ్రి.

## ఉపన్యాసకులు

1. ఆచార్య కోవెలవెన్ను మలయవాసిని
విశ్రాంత తెలుగు ఆచార్యులు, ఆంధ్రవిశ్వవిద్యాలయం
2. ఆచార్య వెలమల శిమ్మన్న, ఆచార్యులు, ఆంధ్రవిశ్వవిద్యాలయం
3. గజ్జా యోహాన్‌బాబు, ఆచార్యులు, ఆంధ్రవిశ్వవిద్యాలయం
4. ఆచార్య గోగినేని యోగప్రభావతీదేవి ఆచార్యులు,
నాగార్జున విశ్వవిద్యాలయం
5. డా. పుల్లూరి ఉమ,విశ్రాంత తెలుగు విభాగాధిపతి,
రాజధాని కళాశాల - చెన్నై
6. డా. అయ్యల సోమయాజుల గోపాలరావు
విశ్రాంత అధ్యక్షులు, ప్రభుత్వ కళాశాల, అధికార భాషాసంఘం మాజీ సభ్యులు
7. డా. గుమ్మా సాంబశివరావు
తెలుగు శాఖాధ్యక్షులు, ఆంధ్రలయోలా కళాశాల, విజయవాడ
8. డా. కోయి కోటేశ్వరరావు
ఆంధ్రోపన్యాసకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కోదాడ - తెలంగాణ
9. డా. నంబాళ్ళ భానుశ్రీ
యమ్.కె.డిగ్రీ కళాశాల, గురండి - ఒరిస్సా
10. డా. కానుకొల్లు బాలకృష్ణ
ఆంధ్రోపన్యాసకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, విజయవాడ

## అధ్యక్షులు

**శ్రీ. బి. పోలీసు**, కళాశాల అధ్యక్షులు

## నిర్వాహక కార్యదర్శి

**డా. జి.శ్రీరామమూర్తి,**
తెలుగు విభాగాధిపతి,

**డా. ఎన్.యస్.ఎన్. స్వామి**
ఐ.క్యూ.ఎ.సి.సమన్వయకర్త

## కార్యనిర్వాహక సభ్యులు

**శ్రీ మరడాన శ్రీనివాసరావు,**
(తెలుగు ఉపన్యాసకులు) ప్రభుత్వ డిగ్రీకళాశాల, శ్రీకాకుళం, సెల్ : 9490544789

**డా. దార్లపూడి శివరామకృష్ణ**
(తెలుగు ఉపన్యాసకులు) ప్రభుత్వ డిగ్రీకళాశాల,శ్రీకాకుళం, సెల్ : 8374131985

**శ్రీ గుంట్రు రాజేంద్రప్రసాద్**
(తెలుగు ఉపన్యాసకులు) ప్రభుత్వ డిగ్రీకళాశాల, శ్రీకాకుళం, సెల్: 9347989707

**డా. పొందరి లక్ష్మణరావు,**
(తెలుగు ఉపన్యాసకులు) డా॥బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం శ్రీకాకుళం,

**గమనిక:**

- పరిశోధనా పత్రాలు నిర్వాహక కార్యదర్శి పేరపంపవలెను. వారి ఈమెయిల్‌కి సాఫ్ట్ కాపీని కూడా పంపవలెను.
gsmurty6@gmail.com, Cell : 9866902445
- పత్ర సమర్పకులు తమ పత్రాలను డి.టి.పి. చేయించిన ప్రతిని ఫిబ్రవరి 18 తేదీలోగా పంపవలెను.
- రిజిస్ట్రేషన్ ఫీజు అధ్యాపకులకు రూ. 400/-
పరిశోధక విద్యార్థులకు రూ. 250/-
- పత్ర సమర్పణ చేసిన వారికి మాత్రమే ధ్రువీకరణ పత్రము ఇవ్వబడును.
- 26వ తేది ఉదయం 9 గం.లకు రిజిస్ట్రేషన్, 10గం.లకు సదస్సు ప్రారంభం

## సలహాసంఘ సభ్యులు

1. **ఆచార్య కొండపల్లి సుదర్శనరాజు**
2. **శ్రీ ఆర్.గోపాలరావు**, వైస్ ప్రిన్సిపాల్
3. **డా॥జి.లచ్చన్న** - తత్త్వశాస్త్ర విభాగాధిపతి
4. **శ్రీ ఎస్.పి.సూరిబాబు**, చరిత్రశాఖాధిపతి
5. **శ్రీ డి.సత్యప్రసాద్**, రసాయనశాస్త్ర విభాగాధిపతి
6. **డా.పి.ఉమామహేశ్వరరావు**,సంస్కృతశాఖాధిపతి
7. **శ్రీ కె.సూర్యచంద్రరావు**, యు.జి.సి.సమన్వయకర్త
8. **డా॥ బొడ్డేపల్లి ప్రసాదరావు,**

# ప్రభుత్వ డిగ్రీ & పీజి కళాశాల,
### పురుషులు, శ్రీకాకుళం



# యు.జి.సి.తెలుగు జాతీయ సదస్సు

**తేదీలు - 26,27 ఫిబ్రవరి 2015**
**స్థలం - సెమినార్ హాల్**

**అంశం**

## ప్రాచీన సాహిత్యము - వ్యక్తిత్వ వికాసము

డా॥బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం,
శ్రీకాకుళం.
తెలుగు విభాగము వారి సమన్వయంతో

నిర్వహణ

**తెలుగు విభాగం**
**ప్రభుత్వ డిగ్రీ & పీజి కళాశాల, పురుషులు, శ్రీకాకుళం**

E-mail : gsmurty6@gmail.com,
Cell : 9866902445
Website : www.gcsklm.com

## మా శ్రీకాకుళం గురించి

శ్రీకాకుళం చారిత్రక ప్రసిద్ధి పొంది, మహాభారతంలో కూడా ప్రస్థావించబడిన ప్రాంతం. అరసవిల్లి శ్రీ సూర్యదేవాలయం, శ్రీముఖలింగం, శ్రీకూర్మం వంటి శైవ, వైష్ణవ క్షేత్రాలు, శాలిహుండం, దంతపురికోట వంటి బౌద్ధారామాలు, మహాత్మా గాంధీ మెచ్చిన పొందూరు ఖద్దరు, తేలినీలాపురానికి తరలి వచ్చే విదేశీ అతిథి పక్షుల కోలాహలం, బారైన సముద్రతీరం, పలాస జీడిపప్పు శ్రీకాకుళం జిల్లా ప్రత్యేకతలు.

## మా కళాశాల

1951 లో స్థాపించబడిన మా కళాశాల దిగ్దంతులైన కళాశాల అధ్యక్షుల నేతృత్వంలో, స్థానికుల సహకారంతో, ప్రభుత్వ ప్రోత్సాహంతో తామర తంపరగా అభివృద్ధి చెంది సుమారు పదునాలుగు కాంబినేషన్లతో బి.ఏ., బి.యస్సీ., బి.కామ్. డిగ్రీ కోర్సులతో, ఎం.ఏ.తెలుగు, ఎం.ఎస్సి. ఆర్గానిక్ కెమిస్ట్రి, ఎం.కామ్. పి.జి. కోర్సులతో నాటి నుంచి నేటి వరకు విద్యాభివృద్ధిలో జిల్లాకు తలమానికంగా విలసిల్లుతోంది.

ఉత్తరాంధ్రలోని ప్రభుత్వ కళాశాలలన్నింటికంటే సువిశాలమైన ప్రాంగణం, అతిపెద్ద గ్రంధాలయం, పెద్ద క్రీడా మైదానంతో పాటు జవహర్ నాలెడ్జ్ సెంటర్, డిస్ట్రిక్ట్ రిసోర్స్ సెంటర్, డా. బి. ఆర్. ఆంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రాంతీయ సమన్వయ కేంద్రం, ఆంధ్ర విశ్వవిద్యాలయం దూరవిద్యాధ్యయన కేంద్రం, ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రం వంటి అదనపు అవకాశాలను కలిగివుంది.
మా కళాశాల ' నాక్ ' చే రీఎక్రిడిటేషన్‌లో ' బి ' గ్రేడ్ పొందినది. దేశ విదేశాలలో అనేక రంగాలలో ఉన్నతోన్నత స్థాయిలో ఉన్న మహోన్నత వ్యక్తులను తీర్చిదిద్దినది ఈ కళాశాలయే.

## మా తెలుగు విభాగం

కళాశాలతోనే పుట్టిన తెలుగు విభాగం గిడుగు రామమూర్తి, జాతీయ కవి గరిమెళ్ల, వేదాలకు తెలుగులో తొట్ట తొలి అనువాదకులు బంకుపల్లె మల్లయ్య శాస్త్రి మొదలైన వారి వారసత్వం గలిగి సర్వశ్రీ చాగంటి గోపాలకృష్ణమూర్తి, శోభిరాల సత్యనారాయణ, కె.రాజమన్నార్, పోణంగి శ్రీరామ అప్పారావు, వంతరాం రామకృష్ణారావు, రాణీ హైగ్రీవ శర్మ, కణ్ణస్వామి, గెద్దాపు సత్యం, అల్లం శెట్టి చంద్రశేఖరరావు, శ్రీమతి మల్లాది వసుంధర ఆంధ్రమాత వంటి వారు పనిచేసిన ఖ్యాతి కలిగినది. డిగ్రీ స్థాయిలో స్పెషల్ తెలుగు దశాబ్దాల నుండి ఉండగా ఎం.ఏ. తెలుగు ఒక దశాబ్ద కాలంనుండి అదనపు ఆభరణంగా చేరింది. గిడుగు వారి మనుమలు, మునిమనుమలు స్పెషల్ తెలుగు విద్యార్థులకు పదివేల రూపాయలు ప్రోత్సాహక బహుమతులు ప్రతి సంవత్సరం ఇస్తున్నారు.

## జాతీయ సదస్సు నిర్వహణ నేపథ్యం

ప్రపంచ దేశాలలో ఎక్కడా విజ్ఞానం వెల్లివిరియని కాలంలోనే చతుర్వేదాలు, ఉపనిషత్తులు, వేదాంగాలు,
తత్త్వ, ఆధ్యాత్మిక, వైద్య, శాస్త్ర సాంకేతిక వైజ్ఞానిక ప్రగతిని ఆవిష్కరించి ఒజ్జ బంతిగా నిలిచిన మాన్యభూమి,
ధన్యభూమి, ధర్మభూమి, కర్మభూమి మన భరతభూమి. అనేక ప్రాచ్యపాశ్చాత్య భాషలన్నింటిపైన భారతీయ సంస్కృతి,
సంస్కృత భాషా సాహిత్యాల ప్రభావము మెండు. అట్టి సంస్కృత భాషకు జోడు కోడెగా అదనపు మాధుర్య గుణమును సంతరించుకొన్న తేటతెనుగుతేనెభాష అత్యంత ప్రాచీనతావిరాజితయై 11వ శతాబ్దికి సర్వలక్షణలక్షితగా రూపుదిద్దుకొన్నది. మన ప్రాచీన సాహిత్యమంతయు చతుర్విధ పురుషార్థ సాధకముగా, కాంతాసమ్మితమై, ధర్మ న్యాయములను ఇనుపపునాదులపై నిర్మింపబడిన బ్రహ్మానంద ప్రదాయకమై సార్వకాలిక సార్వజనీన మహోపదేశమును జగద్ధితముగా ప్రభోదించు వజ్రపుకోట మానవజీవన కళ్యాణమునకు పాటుపడుచు క్రమపద్ధతిలో నడిపించుచు వ్యక్తుల మూర్తిమత్వమును వికసింపజేయునదే సాహిత్యము.
" ఆంధ్రత్వమాంధ్రభాషాచ ...... నాల్పస్య తపస:ఫలమ్ " - ఆంధ్రుడై పుట్టుట, ఆంధ్రభాషను అధ్యయనము చేయుట పూర్వజన్మ సుకృతమని అప్పయ్య దీక్షితులవారి ఉవాచ. అటువంటి తెలుగు భాషలో నన్నయ్య యుగము మొదలుకొని క్షీణప్రబంధ యుగము వరకు ఎందరో మహాకవులు మహోన్నత లక్ష్యములతో జనజీవన హితము నాకాంక్షించుచు ఎన్నియో అత్యుత్తమ గ్రంథములను సృజించిరి. సమస్త ప్రాణికోటి అలవరుచుకొనదగిన కార్యాచరణ చణత, పరోపకారపరాయణత, భూతదయ, అహింస, సత్యము, ధర్మము, న్యాయము, కార్యకరణజ్ఞత అరిషడ్వర్గ జిగీష, దుర్వ్యసనసప్తక వర్జనీయత వంటి వివిధ సద్గుణ సంపదలను గూర్చి ప్రబోధించు వాఙ్మయములో ముప్పాతిక మువ్వీసము ప్రాచీనాంధ్ర సాహిత్యముదే అనుట నిర్వివాదము. అట్టి ప్రాచీన ఆంధ్ర సాహిత్యములోని వివిధ పాత్రల ద్వారా, అనేక సన్నివేశముల ద్వారా వ్యక్తమయ్యే వ్యక్తిత్వవికాసవిషయములను వెలికితీసి ఆనాటి, ఈనేటి తరాలకు అందించవలయుననే సముద్దేశముతో ప్రాచీనాంధ్ర సాహిత్యము విస్తృతముగా అవలోడనము చేయుటకు తగిన ముదావహ అవకాశముగా భావించుచు, ఈక్రింది అంశాలలో పత్ర సమర్పణ చేయుటకు వీలున్నదని భావించుకొనుచున్నాము. 'ప్రాచీనాంధ్ర సాహిత్యం-వ్యక్తిత్వ వికాసం ' అనే అంశంలో భాగంగా మా నిర్దేశాలే గాక మీ
ఉద్దేశాలు కూడా జోడించండి.

1. తెలుగులో ఇతిహాస సాహిత్యం - వ్యక్తిత్వ వికాసం.
2. తెలుగులో పురాణ సాహిత్యం - వ్యక్తిత్వ వికాసం.
3. తెలుగులో కావ్య సాహిత్యం - వ్యక్తిత్వ వికాసం.
4. తెలుగులో పద కవితా సాహిత్యం - వ్యక్తిత్వ వికాసం.
5. తెలుగులో శతక సాహిత్యం - వ్యక్తిత్వ వికాసం.
6. తెలుగులో ప్రబంధ సాహిత్యం - వ్యక్తిత్వ వికాసం.
7. తెలుగులో యక్షగాన సాహిత్యం - వ్యక్తిత్వ వికాసం.
8. తెలుగులో వచన సాహిత్యం - వ్యక్తిత్వ వికాసం.

